



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

గుంటూరు
పల్నాడు

బుధవారం 16 జులై 2025 - పేజీలు 8


# పేరులోనే బంగారం....
# జీవితంలో కష్టాలు..

## ఆచరణ యోగ్యంపై సందేహాలు

### పల్నాడు జిల్లా లో 81,686 "మార్గదర్శి - బంగారు కుటుంబం" గుర్తింపు




**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "మార్గదర్శి - బంగారు కుటుంబం" కార్యక్రమం, స్వర్ణాంధ్ర పి4 (పబ్లిక్–ప్రైవేట్–పీపుల్–పొలిటికల్ పార్టనర్‌షిప్) లక్ష్యంలో భాగంగా నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారిని ఆర్థికంగా స్వావలంబన చేయడానికి రూపొందించిన ఒక ఉన్నత లక్ష్య కార్యక్రమంగా ప్రచారం పొందింది. పల్నాడు జిల్లాలో ఈ కార్యక్రమం ద్వారా 81,686 కుటుంబాలను "బంగారు కుటుంబాలు"గా గుర్తించారు. అయితే ఈ పథకం యొక్క ఆచరణ సాధ్యత మరియు దాని వాస్తవికతపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిరుపేదలను "బంగారు కుటుంబాలు" అని సంబోధించడం, ధనవంతులు స్వచ్ఛందంగా కోట్ల రూపాయలు ఖర్చు చేసి వారిని ఆదుకుంటారని ఊహించడం, మరియు ప్రభుత్వ అధికారులు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుని వారిని కోటీశ్వరులను చేస్తారని చెప్పడం ఆచరణలో సాధ్యపడుతుందా

మిగతా 3లో







## నిష్పక్షపాతంగా పి4 సర్వే నిర్వహించాలి




**గుంటూరు, మేజర్ న్యూస్ :** విజన్ 2047లో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పీ4 పై గుంటూరు లోని పత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశం జరిగింది. ఐదు మండలాల ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలతో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి. రామాంజనేయులు సమీక్ష జరిపారు. గ్రామాల వారీగా నిష్పక్షపాతంగా బంగారు కుటుంబాలను గుర్తించి వారి వివరాలను త్వరిత గతిన అందించాలని ఎమ్మెల్యే సూచించారు.

## తురకపాలెంలో పొలం పిలుస్తుంది



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని తురకపాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారిని కే రామమ్మ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వహించిన సభలో మండల ఔషధికారిని కే రామమ్మ మాట్లాడుతూ ప్రత్తి పంట యొక్క యాజమాన్య పద్ధతులను వివరించడం జరిగింది. అలాగే ప్రత్తి పంటను సందర్శించి రైతుకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు యం.నరసయ్య కృష్ణవేణి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుకు నమోదు చేసుకోవాలి



**కాకుమాను, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలు మేరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ బి వెంకటస్వామి అన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమాను మండల కేంద్రం లో ని కాకుమాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ వెంకటస్వామి బి.వేంకట బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ జాతీయ ఓటర్ల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి అహగాహన కల్పించి వారు ఓటు హక్కు నమోదు చేసుకునేలా చేయాలని వారికీ సూచించారు. ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 05:30 గంటల వరకు బూత్ లెవెల్ అధికారులకు ట్రైనింగ్ నిర్వహించారు. ఎలెక్షను కు సబంధించి ఓటు హక్కు నమోదు, తొలగించుట, చేర్పులు, మార్పులు మరియు ఇతర కార్యక్రమముల వారికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూత్ లెవెల్ అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ శాఖ సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాత తల్లులే

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ఉన్నతమైన సమాజాన్ని నిర్మించడానికి తల్లుల పాత్ర ఎంతో కీలకమని ప్రజాకవి, పిడిఎఫ్ కన్వీనర్ దర్శి శేషారావు తెలిపారు. మంగళవారం పెదకూరపాడులో విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడానికి తల్లులు చేయవలసిన పనుల గురించి శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబాలలో తల్లిదండ్రులు చిన్నచిన్న మార్పులు చేసుకుంటే వారి పిల్లలు ఉన్నత శిఖరాలకు అధిరోహించే విధానాన్ని వివరించారు. అభ్యుదయ భావాలు కలిగిన సమాజాన్ని నిర్మించే నిర్మాతలు తల్లులే అన్నారు. ప్రతి ఒక్కరిలో అనంతమైన శక్తి ఉంటుందన్నారు. శక్తిని ఉపయోగించుకొని అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. టెక్నాలజీ లో వస్తున్న మార్పులు, వాటిని వినియోగించే విధానం వివరించారు. ఆ మార్పులు అలవాటు చేసుకుంటే సమాజంలో పెను మార్పులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నరసరావుపేటలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం

- ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు స్థల పరిశీలన





**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య :** నరసరావుపేట నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన వారి దీర్ఘకాల కల అయిన బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కీలకమైన అడుగులు పడుతున్నాయి. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు చురుకైన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో, నరసరావుపేటలోని పెద్ద చెరువు సమీపంలో రాజీవ్ గృహ కల్ప ప్రాంతంలో స్థల పరిశీలన చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా, బీసీ సంఘాలు తమ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఒక అధునాతన కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎదురు చూస్తు న్నాయి. ఈ డిమాండ్‌కు స్పందిస్తూ ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు ఈ ప్రాజెక్టును తన ప్రాధాన్యతలలో ఒకటిగా గుర్తించారు. స్థల పరిశీలన సందర్భంగా, ఆయన మాట్లాడుతూ, "బీసీ సంఘాల సంక్షేమం మరియు సామాజిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా స్థానిక బీసీ సమాజానికి తమ సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు సరైన వేదిక కల్పించబడుతుంది," అని పేర్కొన్నారు.

**ప్రాజెక్టు వివరాలు మరియు గణాంకాలు :**

స్థల పరిశీలన సమయంలో, పెద్ద చెరువు వద్ద రాజీవ్ గృహ కల్ప సమీపంలోని ఒక ఎకరం విస్తీర్ణంలో ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం ఎంపిక చేయబడినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 5 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ హాల్‌లో సుమారు 500 మంది సామర్థ్యం ఉండే విధంగా ఆధునిక సౌకర్యాలతో డిజైన్ చేయనున్నారు, ఇందులో సమావేశ హాల్, సాంస్కృతిక కార్యక్రమాల వేదిక, మరియు ఇతర సౌకర్యాలు ఉంటాయని తెలుస్తోంది.

**స్థానికుల స్పందన :**

స్థానిక బీసీ సంఘ నాయకులు ఈ చర్యను స్వాగతిస్తూ, ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు చొరవను అభినందించారు. "ఎన్నో సంవత్సరాలుగా మేము ఈ కమ్యూనిటీ హాల్ కోసం ఎదురుచూస్తున్నాము. ఈ ప్రాజెక్టు పూర్తయితే, మా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఒక శాశ్వత వేదిక లభిస్తుంది," అని స్థానిక బీసీ నాయకుడు ఒకరు తెలిపారు.

**ఎన్నికల హామీ నేపథ్యం :**

2024 ఎన్నికల సమయంలో, చదలవాడ అరవింద్ బాబు తన మేనిఫెస్టోలో బీసీ సంక్షేమానికి సంబంధించిన పలు హామీలు ఇచ్చారు, ఇందులో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఒక ముఖ్యమైన అంశం. ఈ హామీని నెరవేర్చేందుకు ఆయన తీసుకుంటున్న చురుకైన చర్యలు స్థానికుల్లో ఆశాభావాన్ని కలిగిస్తున్నాయి. గతంలో ఈ ప్రాజెక్టు కోసం పలు సార్లు చర్చలు జరిగినప్పటికీ, ఆర్థిక మరియు భూ సంబంధిత సమస్యల కారణంగా ఆలస్యం జరిగింది. అయితే, ప్రస్తుతం ఎమ్మెల్యే చొరవతో పనులు వేగవంతమవుతున్నాయి.

**తదుపరి దశలు :**

స్థల పరిశీలన తర్వాత, ఈ ప్రాజెక్టు కోసం డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ (DPR) తయారీ ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. ఈ రిపోర్ట్ ఆమోదం పొందిన తర్వాత, టెండర్ ప్రక్రియ మరియు నిర్మాణ పనులు మొదలవుతాయని అధికారులు తెలిపారు. 2026 చివరి నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి కావచ్చని అంచనా. నరసరావుపేటలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం స్థానిక బీసీ సమాజానికి ఒక వరంగా మారనుంది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు చొరవతో, ఈ ప్రాజెక్టు త్వరలోనే సాకారం కానుంది, ఇది స్థానిక సమాజంలో సామాజిక, సాంస్కృతిక చైతన్యాన్ని మరింత పెంపొందించే అవకాశం ఉంది.

## సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రిలో ఏఆర్‌టి ప్లస్ సెంటర్లో వైద్య పరీక్షలు ప్రారంభం




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** హెచ్ ఐ వి తో జీవిస్తూ ఏ ఆర్ టి మందులు వాడే ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకుని సకాలంలో మందులు వాడటం ద్వారా ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా ఆరోగ్యంగా జీవించ వచ్చని సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బోగా లక్ష్మణరావు తెలిపారు. గురువారం స్థానిక సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రి నందు నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించు చున్న లింక్ ఏ ఆర్ టి ప్లస్ సెంటర్ నందు బీ పీ, షుగర్, సీరం క్రియాటిన్, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి పరీక్షలు, రక్త శాతం మరియు ఇతర ఉచిత వైద్య పరీక్షలు, కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ బోగా. లక్ష్మణరావు మాట్లాడుతూ ఏ ఆర్ టి మందులు వాడే ప్రతి ఒక్కరూ ప్రతి ఆరు నెలలకు షుగర్, బీ పీ వైద్య పరీక్షలు విధిగా చేయించు కోవాలి అని సూచించారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ పట్ల అప్రమత్తంగా వుండాలని తెలిపారు. హాస్పిటల్ ఆర్.ఏం. ఓ డాక్టర్ ఏం. కృష్ణ మూర్తి మాట్లాడుతూ ఇక్కడ ప్రతి నెల వైరల్ లోడ్ సీ డీ 4, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని ఏ ఆర్ టి మందులు వాడే వారు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు ప్రతి రోజు ఏ ఆర్ టి మందులు ఒకే సమయానికి క్రమం తప్పకుండా వాడాలని తెలిపారు. ఏ ఆర్ టీ మందులు క్రమం తప్పకుండా ప్రతి రోజూ వాడడం ద్వారా హెచ్ ఐ వి వైరస్ ను అదుపులో వుంచుకోవచ్చని, వైరల్ లోడ్ పరీక్షలో వైరస్ గుర్తించలేని స్థితిలో వుంటే ఇతరులకు వ్యాపించదని క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ సయ్యద్ జానీ భాష తెలిపారు. కౌన్సిలర్ రఘునాథ్, లాబ్ టెక్నీషియన్ మహబూబ్ సుబాని, స్టాఫ్ నర్స్ అనూష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో షేర్ ఇండియా ప్రాజెక్టు ఆఫీసర్ కె రత్న కుమార్, సార్డ్స్ సంస్థ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఆదామ్ సిబ్బంది, వీ హెచ్. ఎస్ ప్రతినిధి విజయ్ చందర్, హెచ్. ఓ. సీ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న యువనాయకులు యరపతినేని నిఖిల్




**మేజర్ న్యూస్ పిడుగురాళ్ల :** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా పిడుగురాళ్ల మండలం కామేపల్లి గ్రామం నందు నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న "ఆలూరి హుస్సేనయ్య" బాలరాజుకి కి సహాయం చేస్తాను అని గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాస రావు ఇచ్చిన మాట ప్రకారం తనయుడు యువ నాయకులు యరపతినేని నిఖిల్ చేతుల మీదగా రూ. (ఐదు వేల) (ఐదు వేల ) రూపాయల చొప్పున పది వేల రూపాయలు ఆర్థిక సాయం చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో నిఖిల్ తో పాటు ఉమ్మడి కూటమి ప్రభుత్వ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటి అగ్రహారం ప్రధాన రోడ్డును పూర్తి చేసిన ఘనత మాదే: ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు ఏటి అగ్రహారం ప్రధాన రోడ్డు పనులను పూర్తి చేసిన ఘనత మాదేనని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు 31వ డివిజన్ ఏటి అగ్రహారం 4వ లైన్ బోరింగ్ పంపు సెంటర్ లో "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అమలు, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ఉత్సాహంగా సాగుతుంది. ప్రజలు ఎన్డీయే కూటమి పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు అనేక సమస్యలు గుర్తించటం జరిగింది.రోడ్ల, డ్రైన్ల సమస్య అధికముగా ఉంది. నేడు వాటన్నిటిని పరిష్కరిస్తూ, రోడ్లు, డ్రెయిన్లు నిర్మించటం జరిగింది. ప్రథమంగా ఏటి అగ్రహారం ప్రజలు ప్రధాన రహదారి నిర్మాణ పనులు జరగకపోవడంతో గడిచిన ఐదేళ్లు నరకం చూశారు మేము అధికారంలో వచ్చిన వెంటనే పనులు వేగవంతం చేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకొచ్చేలా పనిచేశాము. అదేవిధంగా ఈ ప్రాంతంలో వర్షాకాలంలో డ్రైన్ లలో పూడిక పేరుకుపోవడంతో వరదలకు సంభవించాయి. వీటన్నిటిని గుర్తించి ఈసారి ఆ పరిస్థితి రాకుండా సీల్టేషన్ పనులు పూర్తి చేశాము. ప్రజలకు కావలసిన



సదుపాయాలు కల్పించడంలో తాము ఎప్పుడు ముందు ఉంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి కనకాచారి, మల్లె ఈశ్వర రావు, దాసరి జ్యోతి, సాయి, దాసరి రమణ,దుర్గారావు, వణిమిరెడ్డి నాగ జ్యోతి, నషీదా షేక్, వినయ్ బాబు,రావి కృష్ణారావు, గొర్ల శ్రీనివాసరావు, సుభాని షేక్, మొక్కల శ్రీనివాసరావు,మరియన్న కొణతం, బండేల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# పేరులోనే బంగారం జీవితంలో కష్టాలు

**మొదటిపేజి తరువాయి**

అని సందేహం వ్యక్తం అవుతుంది. ఈ అంశాలు సమాజంలోని ఆర్థిక అసమానతలు మరియు వాస్తవిక ఆచరణీయత లోపాలను ఎత్తి చూపుతున్నాయి.

**పల్నాడు జిల్లాలో...** పల్నాడు జిల్లాలోని ఏడు శాసనసభ నియోజకవర్గాలలో గుర్తించిన బంగారు కుటుంబాల సంఖ్య ఈ క్రింది విధంగా ఉంది. చిలకలూరిపేట 12,549 కుటుంబాలు, గురజాల 10,786 కుటుంబాలు, మాచర్ల 13,285 కుటుంబాలు, నరసరావుపేట 10,367 కుటుంబాలు, పెదకూరపాడు 11,776 కుటుంబాలు, సత్తెనపల్లి 10,334 కుటుంబాలు, వినుకొండ 12,589 కుటుంబాలు ఉన్నాయి. మొత్తం: 81,686 కుటుంబాలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 19,15,771 బంగారు కుటుంబాలను గుర్తించారు. ఈ కుటుంబాల్లో 53,62,751 మంది కుటుంబ సభ్యులు ఉన్నారు. వీటిలో 7,867 మంది మార్గదర్శకులతో అనుసంధానం చేయబడ్డారు. అయితే ఈ కార్యక్రమం యొక్క ఆచరణీయతపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**పేదరికం, ఆర్థిక అసమానతలు**

భారతదేశంలో పేదరికం శాతం గణనీయంగా ఉంది. ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ యొక్క 2023 మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపిఐ) ప్రకారం, భారతదేశంలో 16.4శాతం జనాభా (సుమారు 23.4 కోట్ల మంది) కటిక పేదరికంలో జీవిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2021-22 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ ఎఫ్ హెచ్ఎస్ -5) ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో 14.8శాతం కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయి. ఈ నేపథ్యంలో "బంగారు కుటుంబం" అనే పేరు నిరుపేద కుటుంబాలకు ఇవ్వడం హాస్యాస్పదంగా కనిపిస్తుంది, ఎందుకంటే ఈ కుటుంబాలు రోజువారీ జీవనాధారం కోసం కష్టపడుతున్నాయి. మరోవైపు ఆర్థిక అసమానతలు దేశంలో రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆక్స్ఫర్డ్ ఎకనామిక్స్ 2024 నివేదిక ప్రకారం దేశంలో టాప్ 1శాతం ధనవంతులు దేశ సంపదలో 40.1శాతం వాటాను కలిగి ఉన్నారు, అయితే దిగువ 50శాతం జనాభా కేవలం 6.4శాతం సంపదను మాత్రమే కలిగి ఉంది. ఈ అసమానతల నేపథ్యంలో ధనవంతులు స్వచ్ఛందంగా నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారని ఊహించడం అవాస్తవంగా అనిపిస్తుంది. సమాజంలో ధనవంతులు తమ ఇళ్లలో కూలి పని చేసే కార్మికుల జీతాలను పెంచడానికి కూడా ససేమిరా అనే పరిస్థితి ఉంది. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో కనీస వేతనాల చట్టం అమలు బలహీనంగా ఉండటం వల్ల, చాలా మంది కార్మికులు రోజుకు 300 నుంచి 400 రూపాయల కంటే తక్కువ ఆదాయం పొందుతున్నారు.

**ప్రభుత్వ అధికారుల దత్తత ఆచరణ సాధ్యమా?**

పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ప్రతి ప్రభుత్వ అధికారి ఒక బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రతిపాదన ఉన్నత ఆదర్శాలతో కూడినదైనా దాని ఆచరణ సాధ్యతపై తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దేశంలో అవినీతి సమస్య ఒక ప్రధాన సవాలుగా ఉంది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ యొక్క 2023 కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్ (సిపిఐ) ప్రకారం భారతదేశం 180 దేశాలలో 93వ స్థానంలో ఉంది, ఇది ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి యొక్క విస్తృత ప్రభావాన్ని సూచిస్తుంది. సాధారణ పౌరులు లంచం ఇవ్వకుండా ప్రభుత్వ కార్యాలయాలలో పనులు జరగడం కష్టం అనే వాస్తవం సమాజంలో సర్వసాధారణంగా ఉంది. ఇటువంటి నేపథ్యంలో అధికారులు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుని, వారి జీవన ప్రమాణాలను ఉన్నతీకరించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారని ఊహించడం అవాస్తవంగా కనిపిస్తుంది.పల్నాడు జిల్లాలోని 81,686 కుటుంబాలను దత్తత తీసుకోవడానికి అధికారులు మరియు ధనవంతుల సంఖ్య సరిపోదు. ఉదాహరణకు ఒక అధికారి ఒక కుటుంబాన్ని దత్తత తీసుకున్నా ఆ కుటుంబం యొక్క విద్య, ఆరోగ్యం, ఉపాధి, మరియు గృహ అవసరాలను పూర్తిగా భరించడానికి సగటున ఏటా రూ. 50,000 నుంచి రూ. 1,00,000 ఖర్చు అవసరం కావచ్చు. ఇది జిల్లా స్థాయిలో వేల కోట్ల రూపాయల ఖర్చును సూచిస్తుంది, ఇది ప్రభుత్వ బడ్జెట్ లేదా స్వచ్ఛంద దాతల సామర్థ్యానికి మించినది.

**ప్రభుత్వ విధానంపై విమర్శలు...** "మార్గదర్శి - బంగారు కుటుంబం" కార్యక్రమం ఆదర్శవాద లక్ష్యాలను కలిగి ఉన్నప్పటికీ దాని అమలు విధానంలో పలు లోపాలు కనిపిస్తున్నాయి. ధనవంతులు స్వచ్ఛందంగా నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుని భారీ మొత్తాలు ఖర్చు చేస్తారని ఊహించడం అవాస్తవం. సమాజంలో ధనవంతులు తమ కార్మికులకు కనీస వేతనాలు కూడా చెల్లించడానికి ఇష్టపడని పరిస్థితి ఉంది. ప్రభుత్వ అధికారులు లంచం లేకుండా సాధారణ పనులు కూడా చేయరని స్థానిక ప్రచారం, వారు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుని ఆర్థిక సహాయం అందిస్తారనే ఆలోచనను ప్రశ్నార్థకం చేస్తుంది. ఈ కార్యక్రమంలో గుర్తించిన కుటుంబాలకు అందించే సహాయం యొక్క పారదర్శకత మరియు జవాబుదారీతనంపై స్పష్టమైన విధానాలు లేవు. రాష్ట్రవ్యాప్తంగా 19,15,771 కుటుంబాలను గుర్తించినప్పటికీ, వాటిలో ఎన్ని కుటుంబాలు నిజంగా సహాయం పొందాయనే డేటా అందుబాటులో లేదు.

**సమాజంలోని నిర్మాణాత్మక సమస్యలు...** పేదరికం మరియు ఆర్థిక అసమానతలు కేవలం దత్తత కార్యక్రమాల ద్వారా తొలగిపోవు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, మరియు గృహ సౌకర్యాలపై ప్రభుత్వం నేరుగా పెట్టుబడులు పెట్టడం మరియు నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టడం అవసరం. పేదరిక నిర్మూలనకు బదులుగా ప్రభుత్వం కార్మికులకు న్యాయమైన వేతనాలు అందేలా కనీస వేతన చట్టాలను కఠినంగా అమలు చేయడం. నిరుపేద కుటుంబాల పిల్లలకు ఉచిత, నాణ్యమైన విద్య మరియు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను అందించడం. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను మెరుగుపరచడం. చిన్న తరహా పరిశ్రమలు , స్వయం ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహించడం వంటి పనులు చేయవచ్చు. మార్గదర్శి - బంగారు కుటుంబం కార్యక్రమం ఆదర్శవాద లక్ష్యాలను కలిగి ఉన్నప్పటికీ దాని ఆచరణీయత సమాజంలోని ఆర్థిక అసమానతలు, అవినీతి, నిర్మాణాత్మక సమస్యల ముందు ప్రశ్నార్థకంగా ఉంది. పల్నాడు జిల్లాలో 81,686 కుటుంబాలను గుర్తించడం ఒక ఆరంభం మాత్రమే, వాటిని నిజంగా స్వావలంబన చేయడానికి దీర్ఘకాలిక, పారదర్శక, మరియు నిర్మాణాత్మక విధానాలు అవసరం. ధనవంతులు లేదా అధికారులు కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిరుపేదలను కోటీశ్వరులను చేయడం అనేది కేవలం ఒక ఊహాగానంగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని వాస్తవిక లక్ష్యాలతో, పారదర్శకతతో, మరియు స్థిరమైన విధానాలతో అమలు చేయాల్సిన అవసరం ఉంది, లేకపోతే ఇది కేవలం రాజకీయ ప్రచారంగా మిగిలిపోతుంది.

## ఇంటింటికి తాగునీరు ఇవ్వాలి

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** ఇంటింటికి త్రాగునీరు ఇవ్వాలని ఎంపీటీసీ ఎం సాంబశివరావు,మాజీ సర్పంచ్ షేక్ బాజీ కోరారు. మంగళవారం ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ కి వినతి పత్రం అందించారు. గ్రామంలో ప్రధాన సమస్యలైనా వీధిలైట్లు, విద్యుత్తు స్తంభాలు, చేతి బోర్ పంపులు, సిమెంట్ రోడ్ డ్రైనేజీ సమస్యలు, డ్రైనేజీ, దోమల సమస్యలు, రోడ్లపై బ్లీచింగ్ సానిటరైజేషన్, ఇంట్లో ప్రతి ఇంటికి కుళాయిలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో కేలం నాగేశ్వరరావు,షేక్ నన్నేసా షరీఫ్ గంట నరేంద్ర,కోటగిరి నరేష్,పసుపులేటి శేషగిరిరావు, పసుపుడి మల్లేశ్వరరావు, అత్తోట జోజప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ కు రూ.2 లక్షల కార్యకర్త నిధి అందజేత

### సీఎం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు నగరంలోని 57వ డివిజన్ కు చెందిన షేక్ అక్బర్ బాషా కుటుంబం ప్రతి రోజూ ఆటో స్టీరింగ్ ముందుకు కదిలితే గాని బతుకు చక్రం నడిచేది కాదు. ఉదయం ఆటో ఎక్కితే రాత్రి వరకు పనిచేస్తే గాని నాలుగు వేళ్లు నోట్లోకి వెళ్లేవి కావి. అలాంటి కుటుంబాన్ని షుగర్ వ్యాధి కుదేలు చేసింది. కుటుంబానికి పెద్ద దిక్కయిన అక్బర్ బాషాకు షుగర్ కారణంగా కాలు తొలగించారు. దీంతో ఆ కుటుంవానికి పూట గడవడమే కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ రూపంలో ఆ కుటుంబానికి అండ దొరికింది. అక్బర్ బాషా ఎమ్మెల్యే నసీర్ ను ఆశ్రయించడంతో అండగా నిలుస్తానని భరోసా కల్పించారు. తెలుగుదేశం పార్టీ కోసం అక్బర్ బాషా అహర్నిశలు పని చేసిన విషయాన్ని సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అక్బర్ బాషాకు టీడీపీ కార్యకర్త నిధి ద్వారా రూ.2 లక్షలు మంజూరు చేయించారు. ఈ మొత్తాన్ని మంగళవారం స్థానిక శాసన సభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ అక్బర్ బాషా కు అందజేశారు. తమ కుటుంబానికి దేవుడిలా సీఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే నసీర్ ఆదుకున్నారని అక్బర్ బాషా తెలిపారు.

## సిమెంటు బస్తా లీకేజీని ఆపేనా..!



**లాలుపురం(గుంటూరు), మేజర్ న్యూస్:** నీటి పైపు లీకేజీ వల్ల తాగునీరు వృధాగా పోతుంది. రోజుల తరబడి పోతున్న వృధా నీటికి అడ్డు కట్ట వేయడానికి పంచాయితీ అధికారులకు తీరికలేదు కాబోలు...! విషయం గుర్తిం చిన స్థానికులు చేసేది లేక... ఇసుకతో నింపిన సిమెంట్ బస్తాను నీటి లీకేజీ కి అడ్డుగా పెట్టారు. ఈ విషయం ఒకవేళ అధికారులకు తెలియదు అనుకుంటున్నారేమో.. గ్రామం నడిబొడ్డున ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. గుంటూరు రూరల్ మండలం లాలుపురం చెరువు కట్ట వాటర్ ప్లాంట్ సమీపంలో పైపు లీకేజీ జరిగింది. తాగునీరు గంటల తరబడి వృధాగా మురుగు కాలువలో కలుస్తోంది. ఫలితంగా కుళాయిల్లో నీటి ధార అరకొరగా రావటంతో ఆ ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్నారు. మోటర్లు మరమ్మత్తులకు గురి అవుతాయామో అని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి అధికారులు వెంటనే స్పందించి పైపులను మరమ్మతులకు తక్షణ చర్యలు తీసుకోవాలని లాలుపురం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## క్రోసూరు మండలం ఎర్రబాలెంలో దారుణం కొడుకును చంపి ముక్కలు చేసిన తండ్రి



**పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్** క్రోసూరు మండలం ఎర్రబాలెం గ్రామంలో దారుణం జరిగింది. కన్న కొడుకుని చంపేసి ముక్కలు ముక్కలుగా ఒక తండ్రి తగలబెట్టిన సంఘటనంగా మృతుడితండ్రి వెంకటేశ్వర్లు నాయక్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. కొడుకు కనిపించట్లేదని పోలీసులకు పినతల్లి ప్రమీలబాయి ఫిర్యాదు చేసింది. తన భర్త పైనే తనకు అనుమానం ఉందని పోలీసులకు చెప్పిన చెప్పినట్టు తెలిసింది. దీంతో ఆమె భర్తను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారించారు. కొడుకును తానే చంపి తగలబెట్టి ఆ తర్వాత పూడ్చి పెట్టానని తండ్రి వెంకటేశ్వర నాయక్ పోలీసులకు చెప్పినట్టు తెలిసింది. నిందితుడు వెంకటేశ్వర్లు నాయక్ ను సంఘటన స్థలానికి తీసుకువచ్చిన పోలీసులు వివరాలు తెలుసుకున్నారు. నిందితుడు వెంకటేశ్వరరావు నాయక్ ను తమకు అప్పగించాలని పెద్దపెద్ద కర్రలతో దాడి చేయడానికి గ్రామస్తులు ప్రయత్నించారు.

# నల్లగార్లపాడు గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే డా.అరవింద బాబు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు గ్రామంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమన్ని మండల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమనికి నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించారు ఇంటింటికి వెళ్లి ప్రజలను గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో సూపరిపాలన జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని అవినీతికి తావు లేకుండా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమలు సజావుగా జరుగుతున్నాయని అస్తవ్యస్తమైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి గాడిలో పెడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని వైసీపీ పాలనకు కూటమి ప్రభుత్వం పాలనకు వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకున్నారనిన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తల మహిళలు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు

## ఆదర్శ పాలనకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ చిరునామా

**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య :** పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం ఒక విప్లవాత్మక ఉద్యమంగా రూపొందుతోంది. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహితమవుతున్న ఈ కార్యక్రమం ఎన్డీఏ ప్రభుత్వ సుపరిపాలన లక్ష్యాలను ప్రజలకు చేరువ చేస్తూ, పారదర్శకత, జవాబుదారీతనం, మరియు ప్రజాసేవలో ఆదర్శాన్ని ప్రతిబింబిస్తోంది.

**ప్రజలతో మమేకమైన నాయకుడు :**

డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఒక సామాన్య రాజకీయ నాయకుడు కాదు ఆయన ప్రజలతో నేరుగా సంబంధం ఏర్పరచుకునే సేవకుడు. "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా, ఆయన నియోజకవర్గం లోని ప్రతి ఇంటి తలుపు తట్టి, ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, సమస్యలను విని, పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ కార్యక్రమం నరసరావుపేట పట్టణంలోని 31, 32 వార్డులు, 7వ వార్డు, ఇస్సాపాలెం గ్రామం వంటి ప్రాంతాలలో జరిగిన కార్యక్రమాలలో ఆయన పాల్గొనడం, ప్రజలతో కలిసి పనిచేయడం ద్వారా, ఆయన ప్రజాసేవ పట్ల తన నిబద్ధతను చాటుతున్నారు. ఆయన విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే, స్థానిక సిలోమాన్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ కిట్లను అందజేసి, వారి హాజరు పట్టికలను పరిశీలించారు. ఈ చిన్న చిన్న చర్యలు, ఆయన ప్రజల జీవన ప్రమాణాలను ఉన్నతం చేయాలనే సంకల్పాన్ని స్పష్టం చేస్తాయి.

**సమాజ సేవలో అరవింద బాబు యొక్క బహుముఖ పాత్ర :**

డాక్టర్ అరవింద బాబు కేవలం రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, సామాజిక సేవలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. వినుకొండ రోడ్డులోని మాతాశ్రీ హాస్పిటల్‌లో 3D/4K లాప్రోస్కోపీ విభాగాన్ని ప్రారంభించడం, దివ్యాంగులకు ట్రైసైకిల్స్ పంపిణీలో పాల్గొనడం వంటి కార్యక్రమాలు ఆయన సామాజిక బాధ్యతను తెలియజేస్తాయి. అంతేకాకుండా, కాకాని గ్రామంలో భారీ విద్యుత్ ప్రభను సందర్శించి, స్వయంగా ట్రాక్టర్ నడిపి ప్రారంభించడం ద్వారా, ఆయన సామాన్య ప్రజలతో ఎంతగా కలిసిపోతారో చాటారు. సుపరిపాలన యొక్క సారాంశం"సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యాలైన పరిపాలనలో పారదర్శకత, సామర్థ్యం, మరియు ప్రజాకల్యాణాన్ని ప్రోత్సహిస్తుంది. డాక్టర్ అరవింద బాబు ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను స్వయంగా సందర్శించి, వారి గొంతుకు విని, తక్షణ పరిష్కారాలను అందిస్తున్నారు. ఈ ప్రయత్నం, ప్రజలకు ప్రభుత్వం అందుబాటులో ఉందనే నమ్మకాన్ని కలిగిస్తోంది.



**నాయకత్వంలో ఒక ఆదర్శం :**

డాక్టర్ చదలవాడ అరవింద బాబు తన నియోజకవర్గంలో అక్రమ కేసులపై నిరసన తెలిపిన సందర్భంలో కూడా నీతి, నిజాయితీలను చాటారు. ఎన్నికల సమయంలో జరిగిన అల్లర్లలో కార్యకర్తలపై అక్రమ కేసులను ఖండిస్తూ, ఆయన చేసిన వినూత్న నిరసన, న్యాయం కోసం ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. డాక్టర్ చదలవాడ అరవింద బాబు నరసరావుపేట నియోజకవర్గంలో సుపరిపాలన యొక్క ఆదర్శాన్ని సాకారం చేస్తున్నారు. ప్రజలతో నేరుగా సంభాషిస్తూ, వారి సమస్యలను పరిష్కరిస్తూ, సామాజిక సేవలో మున్ముందుకు సాగుతూ, ఆయన ఒక ఆదర్శ నాయకుడిగా నిలుస్తున్నారు. "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం ద్వారా, ఆయన నియోజకవర్గ ప్రజలకు మాత్రమే కాకుండా, రాష్ట్ర రాజకీయ వేదికపై ఒక ఆదర్శ నాయకుడిగా గుర్తింపు పొందుతున్నారు.

# ఎమ్మార్వో కార్యాలయంనీ పరిశీలించిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు స్థానిక ఎమ్మార్వో (మండల రెవెన్యూ ఆఫీసర్) కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను స్వయంగా పరిశీలిం చారు. ఈ కార్యాలయం పురాతన కట్టడాలతో ఉండటం వల్ల ఉద్యోగులు విధులు నిర్వహించడంలో ఎన్నో ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎమ్మెల్యే అరవింద్ బాబు ఈ పనులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు ఎమ్మార్వో కార్యాలయం యొక్క శిథిలమైన భవన నిర్మాణం అసమ ర్థమైన సౌకర్యాలు ఉద్యోగులకు పనితీరులో అడ్డంకులుగా మారాయి ఈ సమస్యను గుర్తించిన డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కార్యాలయ ఆధునీకరణకు అవసరమైన రిపేరింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు ఈ పనుల్లో భవన మరమ్మతులు, విద్యుత్ సౌకర్యాల బలోపేతం, మరియు ఆధునిక సౌలభ్యాల ఏర్పాటు వంటివి ఉన్నాయి డాక్టర్ అరవింద్ బాబు స్వయంగా ఎమ్మార్వో కార్యాలయాన్ని సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు ఈ సందర్భంగాఆయన అధికారులతో చర్చించి, పనులు నాణ్యతతో మరియు నిర్ణీత గడువులోపు పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ప్రజల సౌకర్యం కోసం కార్యాలయంలో సమర్థమైన వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారూ. ఈ రిపేరింగ్ పనుల ద్వారా నరసరావుపేట ఎమ్మార్వో కార్యాలయం ఆధునిక సౌకర్యాలతో మెరుగైన సేవలను అందించే స్థితికి చేరుకోనుంది. ఉద్యోగులకు మెరుగైన పని వాతావరణం, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ పనులు జరుగుతున్నాయి ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్ బాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఎమ్మార్వో కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుంది. దీనిని ఆధునీకరించడం ద్వారా మరింత సమర్థవంతమైన సేవలు అందించగలం అని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# అంధ విద్యార్థులను ఆదుకోండి




**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** సహారా అంధల మానసిక వికలాంగుల పాఠశాలకు చేయూతనిచ్చి ఆదుకోవాలని ఆ పాఠశాల నిర్వాహకులు షేక్ మొహమ్మద్ రఫీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటవ తరగతి నుండి ఇంటర్, డిగ్రీ చదివే అంధ మానసిక వికలాంగులందరికీ ఉచిత విద్య భోజనం వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని షేక్ మహమ్మద్ రఫీ తెలిపారు. గుంటూరులోని లాలాపేట పెద్ద మసీదు ఎదురుగా ఉన్న ఈ పాఠశాలలో గత కొన్నేళ్లుగా దాతల సహకారంతో అంద విద్యార్థులకు మేము విద్య నేర్పుతున్నామని అన్నారు. ఆర్థిక సహాయం చేయదలచిన వారు ఈ నెంబర్ను 9959576929 సంప్రదించాలని తెలిపారు.

# బీసీ సంక్షేమ సంఘం

# రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు జన్మదిన వేడుకలు





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** లింగంగుంట్ల కాలనీ మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల మరియు హాస్టల్ నందు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు జన్మదిన వేడుకలు బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది స్టూడెంట్స్ కి యూనిఫామ్ మరియు స్టడీ పాడ్స్ పెన్నులు అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు పాల్గొన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ కేసనశంకర్ రావు బీసీల కోసం అనేక ఉద్యమ పోరాటాలు చేశారని రాష్ట్రవ్యాప్తంగా బీసీ కులాల ఐక్యత కోసం మరియు ప్రత్యేకంగా బీసీ కుల జన గణన జరగాలని రాష్ట్రవ్యాప్తంగా చేసిన ఉద్యమం మంచి ఫలితాలు ఇచ్చిందని ఆనాడు గల్లి నుంచి ఢిల్లీ దాకా శంకర్ రావు అనేకసార్లు జంతర్మంతర్లో నిరసన కార్యక్రమాలు చేసి కేంద్రం దృష్టికి బీసీల సమస్యలు తీసుకెళ్లారని అలాగే 2024 కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు ఇచ్చి కూటమి ప్రభుత్వ అధికారంలోకి రావడంలో శంకర్రావు పాత్ర ఉన్నదని బీసీలకు సంబంధించిన అనేక సంఘటనలు సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కొని ఆడినారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గం ఏర్పడిన తర్వాత సుమారు 70 సంవత్సరాలు పైన శాసనసభ్యులుగా గతంలో ఎవరు ఎన్నిక కాలేదని నేడు 2024లో నరసరావుపేటలో ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ చదలవాడా అరవింద బాబు ఎమ్మెల్యేగా ఎన్నికవ్వటం హర్షించదగ్గ విషయమని అలాగే అరవింద్ బాబు శాసనసభ్యులుగా ఎన్నికైన వెంటనే పల్నాడు జిల్లా నరసరావుపేట హెడ్ క్వార్టర్ లో బీసీ స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేశారని ఈ యొక్క జన్మదిన వేడుకల కార్యక్రమానికి శాసనసభ్యులు రావటం మంచి పరిణామంగా భావిస్తున్నామని కొని ఆడినారు ఈ కార్యక్రమంలో గంగుల పెద్దిరెడ్డి మాట్లాడుతూ శంకర్రావు సేవలు ఎనలేనివని ప్రజల కోసం పనిచేసిన వారిని ప్రజలు ఎప్పుడు గుర్తుంచుకుంటారని కొనియాడినారు, ఈ కార్యక్రమంలో బాలికలకు నోట్ బుక్స్ ఎగ్జామ్ పాడ్స్ పెన్నులు స్కూల్ డ్రెస్సులు బిస్కెట్స్ విద్యార్థినిలకు పంచటం జరిగినది .

# నియోజకవర్గపు మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికైన వినుకొండ పట్టణ సిపిఐ కార్యదర్శులు



**వినుకొండ మేజర్ న్యూస్ :** మంగళవారంన గోగినేని ఫంక్షన్ హాల్‌లో CPI పార్టీ వినుకొండ నియోజకవర్గ మహాసభ జరిగింది. అలాగే, వినుకొండ పట్టణ మహాసభ కూడా జరిగింది. ఈ మహాసభలో వినుకొండ నియోజకవర్గ %జూ×% ప్రధాన కార్యదర్శిగా బూదాల శ్రీనివాసరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే వినుకొండ పట్టణ కార్యదర్శిగా ఉలువలపూడి రాము ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే, నియోజకవర్గ కమిటీ ఏడుగురు , ఇద్దరు ఆహ్వానితులు, 45 మంది నియోజకవర్గ కౌన్సిల్ తో నియోజకవర్గ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నికైన బూదాల శ్రీనివాసరావుమాట మాట్లాడుమాపై నమ్మకంతో కౌన్సిల్ కమిటీ సభ్యులు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ నియోజకవర్గంతో CPI పార్టీ బలోపేతం కోసం సాయు శక్తుల కృషి చేస్తానని తెలియజేశారు.

# జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచాలి

▸ వైయస్ఆర్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ డిమాండ్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** వైయస్ఆర్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించటం సరైన పద్ధతి కాదు అని డా అశోక్ కుమార్ మండిపడ్డారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులు గొంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదు కార్మికుల కుటుంబాలను పస్తుల నుండి కాపాడుకోవడానికి ఈ సమ్మె చేస్తున్నారు అని వివరించారు. అంతేకాకుండా జీవో నెంబర్ 36 ప్రకారం వారి జీతాలు పెంచాలని కార్మికులందరికీ కూడా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా చూడాలని డాక్టర్ అశోక్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల నిరావాదిక సమ్మెకు మద్దతు తెలిపి సమ్మెలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైయస్ఆర్ సీపీ నేత డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ , మండలం కన్వీనర్ చింతా సుబ్బారెడ్డి , ఎంపీపీ అల్లు పిచ్చి రెడ్డి , కౌన్సిలర్ కె. వాసుదేవ రెడ్డి ,గురజాల నియోజకవర్గ మున్సిపాలిటీ అధ్యక్షుడు జూలకంటి శ్రీనివాసరావు పల్నాడు జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు సయ్యద్ జబీర్ మున్సిపల్ సిబ్బంది వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు చేయూత

▸ చిట్టా ఈశ్వర సాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సాయి బ్రాహ్మణి



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** చిట్టా ఈశ్వర సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన 20 మంది విద్యార్థులకు ఐదు వేలు చొప్పున చేయూతనందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకురాలు సాయి బ్రాహ్మణి మాట్లాడుతూ విద్యార్థులు వత్తిడి లేకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు మంగళవారం పట్టణంలోని శభరిగిరి అపార్ట్మెంట్లోలో 24 వార్డ్ కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ అధ్యక్షతన జరిగింది. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నా సోదరి చిట్టా ఈశ్వర సాయి పది, ఇంటర్, వైద్య విద్య లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరిచారు.. మీరంతా కూడా అదేవిధంగా చదివి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు. 2013 నుంచి నా తండ్రి విజయ భాస్కర్ రెడ్డి, పెదనాన్న కృష్ణ జ్వాలా రెడ్డి, బాబాయ్ బాపూజీ రెడ్డి సోదరుడు భరద్వాజ రెడ్డి ఉమ్మడి సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు, పేద పిల్లలకు ఆర్థిక సహాయంతో పాటుగా పుస్తకాలు పంపిణీ, రక్త దానం, తుఫాన్ సమయంలో బాధితులకు అండగా అనేక కార్యక్రమాలు చేశామని చెప్పారు. సీనియర్ న్యాయవాదులు దాసరి జ్ఞానరాజ్ పాల్ మర్రి సుబ్బారెడ్డి, రాజవరపు శివనాగేశ్వరరావు, చిట్టా విజయ భాస్కర్ రెడ్డి, జొన్నలగడ్డ విజయ్ కుమార్ లు ప్రసంగించారు.. అనంతరం ప్రతిభగల 20 మంది నిరుపేద పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 5 వేలు చొప్పున లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని నిర్వహకులు చిట్టా సాయి బ్రాహ్మణి అందజేశారు. కార్యక్రమంలో తుమ్మల వెంకటేశ్వర్లు, వల్లెం నరసింహారావు, షేక్ జలీలు, ఉల్లంగుల ప్రసాదు, పింగళి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేద పద్ధతిలో వరిసాగు రైతాంగమునకు మేలు





**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని మో రంపూడి ,రేవేంద్రపాడు గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఆర్ .విజయబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ మాట్లాడుతూ వేద పద్ధతిలో వరి సాగు రైతాంగంలో ప్రాచుర్యం పొందిందని ఈ పద్ధతిలో సాగు ఖర్చు తగ్గడం పాటు నీటి వినియోగం కూడా తగ్గుతుందన్నారు. వేద పద్ధతిలో వరి సాగు చేసే రైతులకు కలుపు ప్రధాన సమస్యగా ఉందని, రైతులు సకాలంలో కలుపు యాజమాన్యం చేసుకోకపోతే పంట దిగుబడి తగ్గుతుందని సూచించారు. వరి పంట విత్తిన ఒకటి రెండు రోజుల లోపు పిండి మిథాలిన్ మందు. ను ఎకరానికి ఒక లీటరు పిచికారి చేస్తే వివిధ జాతుల కలుపు మొక్కలను నివారించుకోవచ్చు అన్నారు. వరి విత్తిన 15 బి20 రోజుల మధ్యలో. బి స్పై రి బాక్ సోడియం. మందును ఎకరానికి 100 మిల్లీమీటర్ల చొప్పున పిచికారి చేసుకుని గడ్డి జాతి వెడల్పాకు కలుపు నివారించుకోవచ్చునని తెలిపారు. కణుపుల గడ్డి సమస్య అధికంగా ఉంటే ఇ తాక్షి సల్ఫురాన్ 50 గ్రాములు ఫినాక్స్ ప్రాప్ ఇథైల్ 250 మిల్లీ లీటర్ల మందులను కలిపి విత్తిన 25 బి30 రోజుల మధ్యలో వాడాలంటూ విజయబాబు తెలిపారు .రైతులు కలుపు మొక్కలు లేదా లేత దశలో ఉన్నప్పుడే కలుపు మందులు వాడితే మంచి ఫలితాలు వస్తాయని తెలియజేశారు .కలుపు మొక్కలు ముదురు దశలో ఎక్కువ మోతాదు. లో కలుపు నివారణ మందులు వాడటం వలన కలుపు సమస్య తగ్గకపోగా వరి పంటపై దుష్ప్రభావాలు. అధికంగా ఉంటాయని. విజయబాబు తెలిపారు. కావున రైతు సోదరులు అందరూ సరైన సమయములో కలుపు యాజమాన్యంలో మెలకువలను పాటిస్తూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడు లను సాధించుకోవచ్చు అని సూచించారు .పంట సాగు హక్కు పత్రం కౌలు చేసే ప్రతి రైతు విధిగా పొందాలని తెలియజేశారు. సమావేశంలో ఉద్యాన అధికారి టి. శ్రీ నిత్య ,డాక్టర్ ఎస్ .సతీష్, గ్రామ సర్పంచ్. రమేష్, క్రాప్ ఇన్సూరెన్స్ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్, ఏ ఈఓ ప్రజ్ఞాన్ బాబు ,వి ఏ ఏ నీ లవేణి, ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# సోలార్‌ని వినియోగించుకోవాలి







**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** విద్యుత్ భారాన్ని తగ్గించుకునేందుకు మండల గ్రామాల్లో ప్రతి ఒక్కరు సోలార్. ను వినియోగించుకోవాలని. మండల పరిషత్ అధ్యక్షురాలు షేక్ జబీన్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ షేక్ జబీన్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో మంత్రి నారా లోకేష్ సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు .వివిధ గ్రామాలను కలుపుతూ లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు . ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త సేకరణలో భాగంగా గ్రామాల్లో పంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుధ్య పనుల ను మెరుగుపరచాలని తెలిపారు వ్యవసాయ అధికారి .విజయ్ బాబు మాట్లాడుతూ వేద పద్ధతిలో వరి సాగు ఎంతో మేలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు పసుపులేటి సాయి చైతన్య , మరీదు రామయ్య ,ఏపీఎం సురేష్, డిప్యూటీ ఎంపీడీవో జవహర్లాల్ నెహ్రూ, డిసి చైర్మన్ జి అనిల్ కుమార్ ,పి హెచ్సి వైద్యులు శ్రీవల్లి. అబ్దుల్ రహమాన్ ,మండల పరిషత్ కార్యాలయ. ఏవో చంద్రమోహన్ ,సర్పంచులు ,ఎంపీటీసీలు ,వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల వాడకం తగ్గించాలి



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** రైతులు ఎరువులు వాడకం తగ్గించుకోవాలని జిల్లా డిఆర్సి డిడీఏ శివ కుమారి కోరారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో రైతులకు శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలన్నారు. జీవన ఎరువుల వినియోగం పెంచాలన్నారు. మిరప ఇతర పంటలు వేయబోయే రైతులందరూ పిఎండిఎస్ 30 రకాలు విత్తనాలు వేసుకోవాలన్నారు. ఎరువులు విత్తనాలు పురుగుమందులు కొనుగోలు చేసేటప్పుడు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పంటకాలం పూర్తి అయ్యేవరకు వాటిని భద్రపరచాలన్నారు. పురుగు మందులు కూడా విచ్చలవిడిగా వాడరాదన్నారు. పెదకూరపాడు మండల వ్యవసాయ శాఖ అధికారి డి కృష్ణయ్య మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ విధివిధానాలను వివరించారు. మిరప వరి కంది పంటల భీమా గురించి వివరించారు. డిఆర్సి ఏఓ అరుణ్ కుమారి, సర్పంచ్ గుడిపూడి రాజు, మండల టిడిపి అధ్యక్షులు వై బ్రహ్మయ్య, డీసీ చైర్మన్ వి అప్పారావు, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు,రాష్ట్ర అభ్యుదయ రైతు అవార్డు దర్శి శేషారావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వికసిక్ భారత్ దిశగా యువత ముందుకు సాగాలి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ నందు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ స్కిల్ హబ్ ట్రైనింగ్ సెంటర్ ఇన్చార్జి కృష్ణారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ... మన దేశ యువతలో ఓర్పు, నేర్పు ఎక్కువగా ఉంటాయని, దానికి సంకల్ప బలం తోడైతే ఎలాంటి నైపుణ్యానైన సులువుగా నేర్చుకోవచ్చునన్నారు. అనేక నైపుణ్యాలను కలిగి ఉన్నప్పుడు వికసిక్ భారత్ దిశగా యువత ముందుకు సాగుతారన్నారు. కార్యక్రమానికి ముందు యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీచర్ మస్తాన్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో భట్లూరు గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మి పాలిక్ క్లినిక్ వైద్యులు జక్క సిద్ధార్థ ,హెల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు,కరూర్ వైశ్య బ్యాంకు సేల్స్ అండ్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ శాఖమూరి నవ్యశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.




# పాఠశాలను పరిశీలించిన రాష్ట్ర బృందం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని 75త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సీమ్యాట్ లెక్చరర్ మరియు రాష్ట్ర పరిశీలకులు పి.రమేష్ కుమార్ మంగళవారం సందర్శించారు. అటల్ ల్యాబ్,వోకేషనల్ ల్యాబ్, పీఎం శ్రీ లో జరుగుతున్న లైబ్రరీ వర్క్,రాంప్ రైలింగ్,కిచెన్ గార్డెన్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, ప్లే ఫీల్డ్ మొదలైన పనులను పరిశీలించారు,స్కూల్ క్వాలిటీ ఎసెస్మెంట్ ఫ్రేమ్ వర్క్,ఎండి.ఎం ను,ఇతర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తర్వాత విద్యార్థులతో అనేక అంశాలను సంభాషించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకొని పాఠశాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం ఎ.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు ఎఇ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జీడీసి బ్యాంక్ డైరెక్టర్ వడ్లవల్లి సర్వేశ్వరావు జన్మదిన వేడుకలు



**మేజర్ న్యూస్ పిడుగురాళ్ల :** మాజీ జీడీసి బ్యాంక్ డైరెక్టర్ వడ్లవల్లి సర్వేశ్వరావు పుట్టినరోజు సందర్భంగా వికాస్ స్కూల్ అధినేత వెంకటరామయ్య కె. యన్. ఆర్ విద్యాసంస్థలు పి ఎస్ ఆర్ డిగ్రీ కాలేజీ డైరెక్టర్స్ కోనేటి నరసింహారావు బాడిస మస్తాన్ రావు , గుండ్లపల్లి శ్రీ వెంకటేశ్వర స్కూల్ అధినేత యుచూరి గంగాధర్ ఆర్థిక సహకారంతో రాజుపాలెం మండలం కొండమోడు పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న చిన్నారులు వృద్ధులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం చైర్మన్ గరికపాటి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కార గ్రహీతను సత్కరించిన కన్నా

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణంలోని 31వ వార్డు నందు జాతీయ చేనేత అవార్డుకు ఎంపికైన కర్నాటి మురళి ఇంటిని మంగళవారం స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ సందర్శించి వారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర కార్యదర్శి చౌట జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కన్నా



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణం, రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని, కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దుడ్డు ప్రభాకర్‌ను వెంటనే విడుదల చేయాలి

- కుల నిర్మూలనా పోరాట సమితి ఉమ్మడి గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి జక్కా బ్రహ్మయ్య వెల్లడి

**మేజర్ న్యూస్ పిడుగురాళ్ల :**
కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దుడ్డు ప్రభాకర్ ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈనెల 19న ఒంగోలు పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవనంలో జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణం లో కుల నిర్మూలనా పోరాట సమితి ఉమ్మడి గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి జక్కా బ్రహ్మయ్య కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం దుడ్డు ప్రభాకర్ ను కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో నడిచే ఎన్ ఐ ఏ పోలీసులు అక్రమ కేసులో అరెస్టు చేసి ఛత్తీస్గఢ్ రాష్ట్రం జగదల్ పూర్ జైల్లో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు సంవత్సరాలుగా స్థానిక న్యాయస్థానం మొదలు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో కూడా ప్రభాకర్ కు బెయిల్ మంజూరు కాకుండా ఎన్ ఐ ఏ పోలీసులు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దుడ్డు ప్రభాకర్ తోపాటు దేశవ్యాప్తంగా అనేక జైళ్లలో మగ్గుతున్న ఆదివాసీలను, ప్రజాస్వామిక వాదులను, ఉద్యమకారులను బేషరతుగా విడుదల చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కుల నిర్మూలనా పోరాట సమితి జిల్లా కమిటీ సభ్యులు మందా సాయికుమార్, లక్ష్మయ్య, సామాజిక కార్యకర్త కృష్ణా నాయక్, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనతో కూటమి ప్రభుత్వంలో ప్రతిఒక్కరికీ మేలు : చీఫ్ విప్ జీవీ

- వినుకొండలో సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచి ప్రజా పాలనతో ప్రతిఒక్కరికీ మేలు జరుగుతోందని, ఇంటింటికీ రాజకీయాలు, పార్టీలకు అ–తీతంగా పథకాలు అందుతున్నాయని స్పష్టం చేశారు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. గత వైకాపా ప్రభుత్వం కనీస సౌకర్యాలు, పథకాలు అందించడంలో విఫలమైన చోటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే పాలన అద్భుతాలను ఆవిష్కరిస్తోందన్నారు. వినుకొండ పట్టణంలోని 27 వార్డు స్వీపర్ కాలనీలో సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారం కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజలతో ముచ్చటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సుపరిపాలన లక్ష్యాలు, వాటి అమలు తీరు గురించి వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదల ఆర్థిక భద్రత కోసం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు. 3 ఉచిత గ్యాస్ సిలిండర్లతోపాటు, ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమవుతుందని ప్రకటించారు. పింఛన్ల పెంపు, కొత్త పింఛన్ల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వినుకొండకు సంబంధించి. ప్రత్యేకంగా శాశ్వత మంచినీటి పథకం కోసం రూ. 210 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. మంత్రి నారాయణ సహకారంతో మూడు చెరువులను అనుసంధానించి పెద్ద చెరువుగా మారుస్తామని, 3 నెలల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి 2.5 సంవత్సరాల్లో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇదే సందర్భంగా జగన్ నేతృత్వంలోని గత వైకాపాపై తీవ్ర విమర్శలు చేశారు. కొట్టండి, చంపండి" వంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇవి సమాజాన్ని వెనక్కి తీసుకెళ్లే అజ్ఞాన సంస్కృతి అని అభిప్రాయపడ్డారు. ప్రజల సంక్షేమం కోరి, బాధ్యతాయుతమైన మాటలు చెప్పాల్సిన నాయకులు, రెచ్చగొట్టే భాష ఉపయోగించడం బాధాకరమన్నారు. వారి మాటలు, చేతలకు తగినట్లే గత వైకాపా ప్రభుత్వంలో గంజాయి బ్యాచ్‌లు, అరాచక పాలన పెచ్చుబిగిందని విమర్శించారు. అందుకే చీకట్లో నుంచి వెలుగుకు దారితీసే చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తున్నారన్నారు జీవీ. ప్రతి అర్హుడికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది" అని చెప్పారు. వచ్చే మూడు నెలల్లో కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాల పంపిణీ వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో పురుగుమందుల షాపులపై ఆకస్మిక తనిఖీలు





**సత్తెనపల్లి మండలం :** పట్టణ పరిధిలోని పలు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలు లో తనిఖీలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించమని సత్తనపల్లి మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి బి తెలిపారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్ డిల్లీరావు ఆదేశాల మేరకు అంతర జిల్లా కమిటీలుగా ఏర్పాటైన అధికారులు ఏలూరు జిల్లా కోట రామ చంద్రపురం సహాయ వ్యవసాయ సహాయకులు పి జి బుజ్జి బాబు విజయవాడ రీజినల్ విజిలెన్స్ విభాగం ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహమ్మద్ ఉమర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి మాట్లాడుతూ తనిఖీలలో భాగంగా దుకాణాలలో స్టాక్ బుక్స్, బిల్లులు, ఇన్వాయిస్ భౌతిక నిల్వలు పరిశీలించటం జరిగినది. ఇందులో భాగంగా ఎరువులు రైతులకు అమ్మకాలు జరిపి స్టాక్ రిజిస్టరు నందు నమోదు చేయక పోవటం వలన భౌతిక నిల్వలు లో వ్యత్యాసం గమనించినటువంటి రూ. 7,43,104/బి విలువ కలిగిన 28.35 మెట్రిక్ టన్నులు పరిమాణం ఎరువులు అమ్మకాలు నిలుపదల చేస్తూ ఆదేశాలు ఇవ్వటం జరిగినది. అదే విధంగా పురుగు మందులు విత్తనాలు కు సంబంధించిన ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్ పరిశీలించటం జరిగినది. అదే విధంగా స్టాక్ వివరాలను ప్రతి రోజు స్టాక్ బోర్డు నందు ప్రదర్శించాలని, ప్రభుత్వ అనుమతి ఉన్న పురుగు మందులు విత్తనాలు మాత్రమే విక్రయించాలని సూచించారు. రైతులు అందరూ కూడా ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఎరువుల కట్టల మీద ముద్రించినటువంటి ధరలకే కొనుగోలు చేయాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసేటపుడు అధీకృత డీలర్ల వద్ద కొనుగోలు చేయాలని మరియు పాకెట్ మీద ఉన్న లాట్ నెంబర్ కొనుగోలు రసీదు మీద లాట్ నెంబర్ కూడా ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలన్నారు.

# నూతన పాలకవర్గం రైతులకు సేవలందించాలి





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు గుంటూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు .దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం దుగ్గిరాల మార్కెట్లో ఉన్నత శ్రేణి కార్యదర్శి జీవీ సుబ్బారావు ప్రమాణస్వీకారం. చేయించారు . . కమిటీ. చైర్మన్. గా ఉన్నం ఝాన్సీ రాణి ,వైస్ చైర్మన్ గాశిరసాని. రవి కిరణ్ లతో కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించారు .సభలో పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతున్నట్లు తెలిపారు .నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం రోడ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నట్లు చెప్పారు .నూతన కమిటీ పాలకవర్గం సభ్యులు రైతుల సంక్షేమ కోసం పనిచేయాలని సూచించారు. కమిటీ సభ్యులు అధికారులు నాయకుల సహాయ సహకారాలతో అభివృద్ధికి రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు .సభలో పాల్గొన్న పలువురు నాయకులు ప్రసంగించారు . ఈ కార్యక్రమంలో శ్రీ అనిత, అశోక్, పార్టీ నాయకులు వెనిగళ్ళశ్రీకృష్ణ ప్రసాద్ ,గూడూరు వెంకటరావు, వాసిరెడ్డి శ్రీనివాసరావు, చుండూరు ఉమామహేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసరావు ,మంగళగిరి యార్డుకమిటీ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ,పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ , యే ళ్ళ జయలక్ష్మి ,లం. కా రవీంద్రబాబు, దేవరపల్లి మహేష్ ,అంచే మారుతి వరప్రసాద్ ,పలువురు సర్పంచులు , టిడిపి, జనసేన ,బిజెపి, నాయకులు ,పార్టీ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి మున్సిపల్ అధికారుల స్పందన




**చిలకలూరిపేట, మేజర్న్యూస్:** సూర్యదినపత్రికలో అమలుకు నోచుకొని ప్లాస్టిక్ నిషేదం శీర్షికన ప్రచురితమైన కథనానికి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు స్పందించారు. సోమవారం పట్టణంలో ప్లాస్టిక్ విక్రయాలు జరుపుతున్న వ్యాపార సంస్థలపై మున్సిపల్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీహరి ఆదేశాల మేరకు రెండు బృందాలుగా విడిపోయిన అధికారులు, పట్టణంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో లక్షల సంఖ్యలో ప్లాస్టిక్ గ్లాసులు, టీ కప్‌లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువులను వాడితే మున్సిపల్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# ఘనంగా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెనాలి సమావేశం



**తెనాలి, మేజర్ న్యూస్ :** పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెనాలి మాస సమావేశాన్ని స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డులో ఉన్న జియోను ఫైయిత్ వే సిటీ చర్చ్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ పాముల పరంజ్యోతి అధ్యక్షత వహించగా కార్యదర్శి సువర్ణ రాజు పర్యవేక్షించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన అసోసియేషన్ వ్యవస్థాపకులు, బిషప్ డాక్టర్ పినపాటి జాన్ పాల్, బిషప్ కత్తెర సురేష్ కుమార్, బిషప్ పాముల పరంజ్యోతి, రెవ డేవిడ్ సామ్యూల్ లు అసోసియేషన్ ఉద్దేశించి ప్రార్థన పూర్వకంగా వివరాలు వెల్లడించారు. పలువురు దైవ సేవకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అతిథులను అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు పాముల పరంజ్యోతి మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో పాస్టర్ల ఐక్యత కొరకు ఫెలోషిప్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పాస్టర్లకు కావాల్సిన తోడ్పాటును అందించే విధంగా అసోసియేషన్ ముందుకు సాగుతుందని చెప్పారు నాయకుల ఆలోచనలతో సేవకులకు బలమైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు మండలాల్లో సైతం అసోసియేషన్ శాఖలను ఏర్పాటు చేసే ఆలోచన ఉందని వెల్లడించారు. పినపాటి జాన్ పాల్ మాట్లాడుతూ ఐక్యతతో అందరి ఆలోచనలతో ఈ అసోసియేషన్ ముందుకు సాగుతుందని తెలిపారు నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమన్న దేవుని వర్తమానాన్ని అందించారు. అసోసియేషన్ సభ్యుల అభివృద్ధికి ప్రణాళికలతో ముందుకు సాగుతామన్నారు. ప్రేమ ఆప్యాయత సహకారంతో అసోసియేషన్ సేవలు కొనసాగుతాయి అన్నారు. బిషప్ కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ సేవకులు ఐక్యతతో ముందుకు సాగితే మంచి మేలులు సిద్ధిస్తాయని తెలిపారు. అసోసియేషన్ లోని ప్రతి ఒక్కరి సంక్షేమానికి కార్యవర్గం కృషి చేయాలని తెలిపారు. అసోసియేషన్ సభ్యులందరూ వారి ఆలోచనలను కమిటీ సభ్యులతో పంచుకోవచ్చని వెల్లడించారు. రెవరెండ్ రావూరి విక్టర్ పాల్ మాట్లాడుతూ సేవకులకు ప్రాథమిక సహకారం అందించడం అసోసియేషన్ ప్రధాన ఉద్దేశం అన్నారు దేవుని మార్గాన్ని అందరూ పాటించాలని తెలిపారు. త్వరలో గుండెకు చెస్త్ర చికిత్స చేయించుకోబోతున్న పాస్టర్ కు అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, వ్యవస్థాపకులు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు మల్లవరపు విజయ్ కుమార్, గడ్డం జాన్ బాబు, షద్రక్, నాయకులు శుద్ధపల్లి నాగరాజు అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

# చంద్రబాబు నాయకత్వంతోనే పేదల జీవితాల్లో ఆర్థిక వృద్ధి : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పేదరికం పోవాలన్నా. అన్నివర్గాలు వృద్ధిలోకి రావాలన్నా చంద్రబాబు నాయకత్వమే కీలకమని, అందుకోసం ప్రజలు మరో 15 ఏళ్లు కూటమిప్రభుత్వాన్నే ఆదరించాలని ప్రత్తిపాటి కోరారు. పేదరిక నిర్మూలనకోసమే ముఖ్యమంత్రి పీ–4కు శ్రీకారం చుట్టారని, తొలిదశలో రాష్ట్రంలోని 15లక్షల పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి, పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణతో కలిసి నాదెండ్ల మండలం గణపవరంలో పర్యటించారు. తొలుత దాతల సహకారంతో నిర్మించిన బస్ షెల్టర్, కల్వర్ట్ లను భాష్యం రామకృష్ణతో కలిసి ప్రత్తిపాటి ప్రారంభించారు. అనంతరం కొమ్మాలపాటితో కలిసి ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం ప్రత్తిపాటి, కొమ్మాలపాటి ఇంటింటి ప్రచారం నిర్వహించి కూటమిప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు. గత పాలకులు గణపవరం. మానుకొండవారిపాలెం. పసుమర్రు గ్రామాల్ని అన్యాయంగా మున్సిపాలిటీలో విలీనం చేశారని, కేవలం దోపిడీకోసమే ఆ నిర్ణయం తీసుకున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ముక్కూముఖం తెలియని మాజీ అవినీతిమంత్రి గణపవరానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. చివరకు కాలువలు, వాగుల్లో పూడిక కూడా తీయకుండా రైతుల్ని కష్టాలపాలు చేశారని ప్రత్తిపాటి చెప్పారు. కూటమిప్రభుత్వం లిఫ్ట్ ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, దానిలో భాగంగానే ఓగేరు, కుప్పగంజి, నక్కవాగుల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయన్నారు. తల్లికి వందనం రానివారు సచివాలయం సిబ్బందిని సంప్రదించి, సమస్యలు పరిష్కరించుకోవాలని, అన్నదాతా సుఖీభవ సాయం పొందడానికి ఉన్న సమస్యల్ని కూడా రైతులు పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్కేరామకృష్ణ, పేర్ని వీరనారాయణ, డాక్టర్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఆర్టీసీ డీఎం రాంబాబు,టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, గంగా శ్రీనివాసరావు, హిమవంతరావు, పెంట్యాల శేషయ్య, కందుల రమణ, కెల్లంపల్లి ఆచయ్య, నల్లమోతు హరిబాబు, ఇనగంటి జగదీష్, గాలి బుచ్చయ్య, హుస్సేన్, సలిశం శ్రీను, కాకుమాను సాయి, జాను, గాత్రం గాగాలిన్, కంచర్ల శ్రీనివాసరావు గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం

**వినుకొండ , మేజర్ న్యూస్ :**

నంద్యాల శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వినుకొండ విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి సహకారంతో మంగళవారం విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కంటి శిబిరం నందు 40 మందికి పైగా కంటి పరీక్షలు చేయగా అందులో 24 మందికి కంటి శుక్లములు గుర్తించి వారందరిని ఆపరేషన్ కొరకు గురువారం రోజున వారి వాహనం ద్వారా వారిని తీసుకొని వెళతామని రిటైర్డ్ పెన్షనర్స్ సంఘము అధ్యక్షులు భువనగిరి సుబ్రహ్మణ్యం , జనరల్ సెక్రటరీ కాళ్ళ కృష్ణమూర్తి , తెలియజేశారు. మిగతా వారికీ మందులు పంపిణి మరియు అద్దాలకు సలహా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి రాఘవయ్య, ఉప అధ్యక్షులు ఎం వి శర్మ , సంఘ సభ్యులు చిన్న కోటయ్య, వెంకటస్వామి మరియు శాంతిరామ్ హాస్పిటల్ బృందం కంటి వైద్యులు జి. టి లోకేష్ కుమార్ , ఆప్టోమెట్రిస్ట్ ప్రవీణ్, ఆర్గనైజర్ ఉరుకుందప్ప తదితరులు పాల్గొన్నారు.








# ప్రజల సంక్షేమమే టిడిపి ధ్యేయం

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ప్రజల సంక్షేమమే టిడిపి ధ్యేయమని, అర్హత కలిగిన ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని టిడిపి జిల్లా కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని చిన్న మక్కెన, పెదకూరపాడు గ్రామాలలో సుపరిపాలన లో తొలి అడుగు పేరుతో టిడిపి నాయకులు ఇంటింటికి కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు అందు తున్నాయా,గ్యాస్ సబ్సిడీ వస్తుందా,పిల్లలకు తల్లికి వందనం అమౌంట్ వచ్చాయా తదితర అంశాలపై టిడిపి బృందం అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య,బెల్లంకొండ రాంగోపాల్రావు,గల్లా బాబురావు, వడ్లమూడి అప్పారావు, షేక్ ముంతాజ్, అజ్మల్లా,గంగినేని లీలావతి,గంగినేని వెంకటేశ్వర్లు, కావూరి సుజాత ఇంకా పలువురు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్లు, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన తహశీల్దార్

**దుర్గి మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దుర్గి మండల తహశీల్దార్ మండల పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. అనంతరం ముటుకూరు గ్రామంలోని ఎం.పి.పి స్కూల్‌ను సందర్శించిన తహశీల్దార్ గారు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అందులో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూసి, ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. పథకం మరింత మెరుగ్గా అమలవ్వాలని, పరిశుభ్రత మరియు పోషక విలువలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పాఠశాల సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖాధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సీఆర్డీయే ప్రాంతానికి మాత్రమే నారాయణ మంత్రి కాదు

- వైఎస్సార్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ సీఆర్డీయే ప్రాంతానికి మాత్రమే మంత్రి కాదని.. ఈ రాష్ట్రానికి కూడా మంత్రి అని గుర్తుంచు కోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ హితవు పలికారు. పిడుగురాళ్ళ పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెకు చింతలపూడి అశోక్ కుమార్ మద్దతు తెలిపారు. గత మూడు రోజులుగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించటం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయ పడ్డారు. మున్సిపల్ కార్మికులు గొంతెమ్మ కోరికలు ఏమీ కోరడం లేదని, కార్మికుల కుటుంబాలను పస్తుల నుంచి కాపాడుకోవడానికి మాత్రమే ఈ సమ్మె చేస్తున్నారని అన్నారు. జీవో నెంబర్ 36 ప్రకారం వారి జీతాలు పెంచాలని, కార్మికులందరికీ కూడా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా చూడాలని డాక్టర్ అశోక్ బాబు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గోళ్ళపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



ముప్పాళ్ల మండలములో గోళ్ళపాడు, కుందురువారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ల మండల వ్యవసాయ అధికారి .శ్రీధరెడ్డి మాట్లాడుతు . కౌలు రైతులు అందరూ గ్రామంలోని రైతు సేవా కేంద్రంల ద్వారా భూ యజమానులు అంగీకారంతో పంట సాగు హక్కు పత్రాలు పొందాలని సూచించారు, రైతులకు పంటలకు భీమా చెల్లించుట గురించి వివరించటమైనది, వర్షాలు కురవక పోవటం వలనపంటల సరళి గురించి చర్చించటమైనది , రైతులకు కావలసిన విత్తనాలు మరియు ఎరువులు గురించి తెలుసుకొనమైనది, ఈ కార్యక్రమంలో పశువుల డాక్టర్ గారు మాట్లాడుతూ రైతులు అందరు తమ ఎక్క పశువుల అన్నింటికీ భీమా చేయించుకోవలసినదిగా సూచించారు ఈ కార్యక్రమంలో ఏ ఇ ఒ బి. వి. నారాయణ , ఏం పి ఇ ఒ డేవిడ్ మరియుగ్రామ రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సర్వసభ్య సమావేశం



**చిలకలూరిపేట,మేజర్ న్యూస్:**

ఇండియన్ రెడ్ క్రాస్ అసో సియేషన్ కార్యవర్గ సర్వ సభ్య సమావేశం ఈ నెల 20వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు స్థానిక తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో వున్న రెడ్ క్రాస్ భవన్ లో నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ అధ్యక్షులు, మరియు తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. ఈ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు పై చర్చ వుంటుందన్నారు. అలాగే గతంలో పనిచేసిన కార్యక్రమాల పై సమీక్ష చేయనున్నట్టు వివరించారు. గత కొంత కాలంగా రెడ్ క్రాస్ సేవలు స్థబ్దంగా ఉన్నందున నూతన కమిటీ ఏర్పాటు చేసి సేవలను విస్తృతం చేయనున్నట్టు తహసిల్దార్ తెలిపారు. సభ్యులు వచ్చేటప్పుడు తమ ఐడెంటిటీ కార్డులు తీసుకు రావాలన్నారు. అలాగే నూతనంగా సభ్యులుగా చేరేవారు సభ్యత్వ రుసుము చెల్లించి సభ్యులుగా చేరవచ్చు అన్నారు.

## విజ్ఞాన్స్ విద్యాసంస్థల సమన్వయకర్తకు శ్రీ గురు పురస్కారమ్



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ విద్యాసంస్థల సమన్వయకర్త, ప్రముఖ ప్రవచకులు, సంస్కృత అధ్యాపకులు గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్‌కు మంగళవారం శ్రీ గురు పురస్కారమ్ లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం వారు సాహిత్య రంగంలో విశేష కృషి చేయడంతో పాటు భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను, బ్రాహ్మణ ధర్మములను సంరక్షించి వ్యాప్తిగావించినందుకు గాను " రామాయణ ప్రవాచక కంఠీరవ" అనే బిరుదుతో సత్కరించారని తెలియజేసారు. ఈ పురస్కారమ్ మరియు బిరుదు లభించడం చాలా సంతోషంగా ఉందని వెల్లడించారు. అంతేకాకుండా ఈ పురస్కారం నాపై మరింత బాధ్యతను కూడా పెంచిందని తెలిపారు. నేటి యువతకు భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను మరింత చేరువయ్యేలా కృషి చేస్తానని వెల్లడించారు. శ్రీ గురు పురస్కారమ్ పొందిన విజ్ఞాన్స్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా అభినందించారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం



**దుర్గి మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని పోలేపల్లి గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి వై. అమీర్ రెడ్డి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తి పంటలను పరిశీలించి పంటపై పచ్చ దోమ ప్రభావం కనిపించిన వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. పచ్చ దోమ నివారణకు ఎకరాకు ఎసిఫేట్ 75% 250 గ్రాములు, లేదా లాంబ్డా సైహలోత్రిన్ 1.5 మిల్లీ లీటరు నీటికి, లేదా ఇమిడాక్లోపిడ్ 17.8% సిఎల్ 100 మిల్లీ లీటర్లు, లేదా థయామెథాక్సం 25% WG ఏ 80 గ్రాములు పిచికారీ చేయాలని సూచించారు.అలాగే వర్షాభావ పరిస్థితులనుండి పంటను రక్షించేందుకు మైక్రో న్యూట్రియంట్స్ 19:19:19 1 కేజీ ఎకరాకు లేదా నానో యూరియా 0.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఓ. వై.అమీర్ రెడ్డి,గ్రామీయ ఎంపీఓ ఎస్.కె. సుభాని, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జగన్.. ఎమ్మెల్యేకి కూడా అనర్హుడే..

- లిక్కర్ స్కామ్ లో దొంగలా ప్రభుత్వం గురించి మాట్లాడేది ?
- వైసీపీ నేతలు ప్రజా జీవితానికి పనికిరారు
- గత ఐదేళ్లలో తట్ట మట్టి కూడా వేయలేదు
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- ఏడాది కాలంలో అన్ని వర్గాలకు సమ న్యాయం
- మంత్రి ఫరూక్ తో కలిసి ఎమ్మెల్యే నసీర్ సుపరిపాలన - తొలి అడుగు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఎమ్మెల్యేగా చేసేందుకు కూడా జగన్మోహన్ రెడ్డికి అర్హత లేదని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మండిపడ్డారు. సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నగరంలో 54వ డివిజన్ లో రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ తో కలిసి ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి ప్రభుత్వం నడుస్తుందని, అందుకే ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. కేవలం ఏడాది కాలంలోనే చెప్పిన పనులు చెప్పినట్లు అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని వెల్లడించారు. బడుగు, బలహీన వర్గాలకు కూటమక ప్రభుత్వంలో ప్రథమ ప్రాధాన్యత ఉంటుందన్నారు. మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ ద్వారా కార్యక్రమాలు చేపట్టబోతున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు.

ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రతిపక్ష హొదా కూడా లేని జగన్ సైన్యం మాటలు వింటుంటే ప్రజలు అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. లిక్కర్ కేసులో దొంగలుగా ఉన్న నాయకులు రాష్ట్రం గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లివేసినట్లు ఉందని మండిపడ్డారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ ముఠా దోచుకున్న సొమ్మును దుబాయ్ వంటి ప్రాంతాల్లో దాచుకున్నారని విమర్శించారు. ఇలాంటి వారితో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన జగన్ వంటి వారు ప్రజా జీవితంలో ఉండటానికి అనర్హుడని, ఎమ్మెల్యే పదవికి కూడా పనికిరాడని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో ఏడాది కాలంలోనే అన్ని వర్గాలకు మేలు చేసేలా పాలన సాగిందని తెలిపారు. తమ పాలన గురించి తెలుసుకునేందుకు మంత్రులను సైతం ఇంటింటికీ పంపించి ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నారని వివరించారు. గుంటూరు నగరంలో గత ఐదేళ్ల కాలంలో ఎక్కడా తట్టమట్టి కూడా వేయలేదని, ప్రజలు అష్టకష్టాలు పడ్డారని విమర్శించారు. అలాంటి పరిస్థితుల నుంచి ఇప్పుడు నగరంలో అభివృద్ధి పథంలో పయనిస్తోందని, ప్రజల వద్దకు వెళితే తల్లికి వందనం, పింఛన్ల పెంపు వంటి పథకాలతో సంతోషంగా ఉన్నామని చెబుతున్నారన్నారు. ప్రజల ఆశీర్వాదమే ప్రభుత్వానికి బలమని, ఇదే విధంగా రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు అందించేందుకు ముందుడుగు వేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ అబ్జర్వర్ గంజం రాఘవేంద్ర, రాజా మాస్టర్, మ్యాని, చిట్టిబాబు, డిప్యూటీ మేయర్ సజీలా, కార్పొరేటర్లు, ముప్పవరపు భారతి, పోతురాజు సమత, ఎల్లావుల అశోక్, మీరావాలి, గొల్ల ప్రభాకర్, ఎర్రగుంట్ల ఆనంద్, చిట్టెం సింధు, గుంటి నరసింహారావు, గుడిమెట్ల దయారత్నం, కొమ్ము కిరణ్, మహబూబ్ పీరా, రెహమాన్, శ్రీనివాసరావు, రావి వెంకటాద్రి, ముతకాని రాజేష్, మురళి, ప్రసన్నకుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసి ఎంపీపీలకు శిక్షణ కార్యక్రమం

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయం, ఎ.సి మీటింగ్ హాల్ నందు మహిళా ప్రజా ప్రతినిధులైన జడ్పీటిసి ఎంపీపీ సభ్యులకు మహిళా నాయకత్వంలో మార్పు స్థానిక స్వపరిపాలనలో సాధికారత అనే అంశం మీద 3 రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి కత్తెర హెనీ క్రిస్టినా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ మహిళా నాయకత్వంలో మార్పు ద్వారా స్థానిక పాలనలో స్వపరిపాలన సాధ్యం అని అన్నారు, మహిళా ప్రజా ప్రతినిధులు అందరూ తమ నాయకత్వ లక్షణాలను మెరుగు పరుచుకోవాలని, ఈ




3 రోజుల శిక్షణ కార్యక్రమం లో అందరూ అందరూ యాక్టివ్ గా పాల్గొనాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిపిఓ వి.వి నాగ సాయి కుమార్ ఈ టి సి బాపట్ల సీనియర్ అధ్యాపకులు కే లలిత ఏవో ప్రతాప్ డిటిఏ నాగేశ్వరరావు రిసోర్స్ పర్సన్స్ బి వరూధిని ఎస్ రూపవతి ఏ గాయత్రి అనురాధ నిరంజన్ కరీముద్దీన్ పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777

## నేడే డయల్ యువర్ డియం



**వినుకొండ : మేజర్ న్యూస్:** వినుకొండ ఆర్టీసీ డిపోలో నేడు నిర్వహించే డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వినుకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ జే.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం మధ్యాహ్నం 12:00 గంటల నుండి 01:00 గంట వరకు 99592 25431 నెంబర్ కి ఫోన్ చేసి వినుకొండ నియోజకవర్గంలో ఏపీఎస్ఆర్టీసీ డిపో కు సంబంధించిన తమ ఫిర్యాదులను తెలియజేయాలన్నారు. డిపో పరిధిలో పట్టణం మరియు గ్రామాల నుండి సమయ వేళల్లో మార్పులు, సర్వీసులకు సంబంధించి ప్రయాణికులు తెలియజేయాలన్నారు. సమస్యలతో పాటు సలహాలు, సూచనలు కూడా ఇవ్వాలని తెలియజేశారు.

## పొన్నూరులో ఫర్టిలైజర్స్ దుకాణాలు తనిఖీ..



**పొన్నూరు, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణంలో సోమవారం పురుగుల, ఎరువులు, విత్తనాల దుకాణాలను పొన్నూరు వ్యవసాయ శాఖ ఏడిఏ రామకోటిశ్వరి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. గుంటూరు విజి లెన్స్ & ఎన్ పోర్స్ మెంటు అధికారులు ఎం సునీల్, సిహెచ్ రవిబాబు, బి కిషోర్ సంయుక్తంగా పాల్గొని తనిఖీలు నిర్వహించి పురుగు మందులు, ఎరువులు రూ. 22.55.లక్షల విలువ గల మందులను సీజ్ చేశారు. అనుమతి లేని ఫర్టిలైజర్ అమ్మితే చర్యలు చేపడతామని వారు హెచ్చరించారు...